



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

మంగళవారం | 2 సెప్టెంబర్ 2025












# అభివృద్ధి మాది..
## అరాచకం మీది..

-అభివృద్ధిపై చర్చించేందుకు
అసెంబ్లీలో సిద్ధమా,,



2 లో

- పింఛన్ల పంపిణీ దానం కాదు, బాధ్యత
- రాజంపేటలో ఓటమికి అందరం బాధ్యులమే,,,
- ఈసారి గురి తప్పకూడదు,,, ◆ ఎవరేం చేస్తున్నారో మొత్తం తెలుసు,,
- తెలుగు వారికి పెన్షన్ పరిచయం చేసింది ఎన్టీఆరే
- 30 ఏళ్లక్రితమే ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని ఏనాడూ విశ్రమించ లేదు
- కూటమి గెలిచాకే ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది
- నకిలీ పింఛన్లతో అర్హులకు అన్యాయం జరుగుతుంది,,
- తప్పును నిలదీసే ధైర్యం ప్రజల్లో రావాలి
- రాజంపేట ప్రజా వేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా పింఛన్లు పంపిణీ చేసిన సీఎం
- దోబీ ఘాట్ సందర్శించి రజకులతో ముచ్చటించిన ముఖ్యమంత్రి



# అభివృద్ధి మాది,, అరాచకం మీది,,



**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** అభివృద్ధి మాది అరాచకం మీది అంటూ వైసీపీపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పేదలకు సేవలో కార్యక్రమంలో భాగంగా రాజంపేట మండలం బోయినపల్లిలో సీఎం పర్యటించారు. కిడ్నీ పనిచేయక మంచానికే పరిమితమైన యడవల్లి సుమిత్రమ్మ ఇంటికి వెళ్లిన ముఖ్యమంత్రి ఆమెకు స్వయంగా పింఛను అందించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అలాగే వివిధ పథకాల లబ్దిదారులతో మాట్లడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. అసెంబ్లీకి రాకుండా...సోషల్ మీడియాలో, పత్రికా సమావేశాల్లో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్న వైసీపీపై ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... "ఫేక్ ప్రచారం చేయడం కాదు...అసెంబ్లీకి వచ్చి వివిధ అంశాలపై చర్చించాలని రాజంపేట ప్రజావేదిక నుంచి సీఎం చంద్రబాబు నాయుడు వైసీపీకి సవాల్ విసిరారు. మొన్నటి వరకూ సిద్ధం, సిద్ధం అంటూ ఎగిరిపడిన 11 మంది వైసీపీ నేతలు అసెంబ్లీలో చర్చకు రావాలి. ఎవరు సంక్షేమం చేశారో, ఎవరు అభివృద్ధి చేశారో తేల్చు కుందాం. ఫేక్ ప్రచారాలతో ఎల్లకాలం ప్రజలను మోసం చేయలేరు. క్లైమోర్ మైన్లతో పేల్చినా చలించని నేను ఎవరికీ భయపడను. సూపర్ సిక్స్ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు, పెట్టుబడులు మొదలు.. బాబాయ్ హత్య, డోర్ డెలివరీ రాజకీయాలు, కోడి కత్తి డ్రామాలు, గులక రాయి ఎపిసోడ్లు, పులివెందుల-ఒంటిమిట్ట ఎన్నికలు ఇలా దేని పైనైనా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. వాళు రక్తం పారించిన సీమలో మేం నీరు పారించాం. సీమలో ఫ్యాక్షన్ మాట వినపడకుండా చేశాం. రాష్ట్రంలో రౌడీ అన్న వాడు లేకుండా చేశాం. సొంత కార్యకర్తను కారుతో తొక్కించి.. నెపాన్ని మా మీద వేశారు. మామిడి కాయలు రోడ్డుపై తొక్కించి డ్రామాలాడిన వ్యక్తులు మమ్మల్ని విమర్శిస్తున్నారు. మహిళలపై సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించి ఆడబిడ్డలకు భద్రత కల్పిస్తాం." అని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పింఛన్ల పంపిణీ దానం కాదు...బాధ్యత

"పింఛన్ల పంపిణీ దానమో, ధర్మమో కాదు. అది ప్రభుత్వాల బాధ్యత. ప్రతి నెలా పింఛన్ల పంపిణీ పండుగా జరుగుతోంది. గత ప్రభుత్వంలో జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి చూశాం. ఇప్పుడు లక్షా 65 వేల మంది అధికారులు కేవలం 3 గంటల్లో పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఎన్డీఏ ప్రభుత్వం పేదలకు పింఛన్లు అందిస్తోంది. ఇప్పటి వరకూ దాదాపు రూ.42 వేల కోట్లు కేవలం పెన్షన్ల కోసం ఖర్చు చేశాం. ఈ సెప్టెంబర్ నెలలోనే పింఛన్ల కింద 63,61,380 మందికి రూ.2,747 కోట్లు వెచ్చించాం. 1983లో ఎన్టీఆర్ రూ. 30తో పేదలకు పింఛనుకు శ్రీకారం చుట్టారు. నేను 1995లో ముఖ్యమంత్రి అయ్యాక పెన్షన్ ను రూ. 75కు పెంచాను. 2014 నాటికి రూ.200 ఉన్న పింఛన్‌ను మళ్లీ ఒకేసారి రూ.1,000కి పెంచాం. దివ్యాంగులకు రూ.1500 చేశాం. మళ్లీ 2018లో వృధ్యాప్య, వితంతు పెన్షన్‌ను రూ.2,000లకు, దివ్యాంగులకు రూ.3,000 చేశాం. ఐదేళ్లలో పింఛన్లు 10 రెట్లు, దివ్యాంగులకు 12 రెట్లు పెంచిన పార్టీ తెలుగుదేశం." అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

## ఫేక్ పార్టీ-ఫేక్ పింఛన్లు

"గత ప్రభుత్వంలో అవయవాలు సక్రమంగా ఉన్నవారికి కూడా పింఛన్లు మంజూరు చేశారు. వారి పార్టీ కార్యకర్తలకు ప్రజల సంపదను దోచిపెట్టారు. ప్రభుత్వ ధనం దోపిడీ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలో వద్దో ప్రజలే చెప్పాలి. భర్త చనిపోతే భార్యకు పింఛను ఇవ్వని గత పాలకులు విమర్శలు చేస్తున్నారు. అర్హులకు మాత్రమే చెందాల్సిన సంక్షేమం.. అనర్హులకు ఇవ్వొచ్చా? వైసీపీ తీరును ప్రజలు గమనించాలి. తప్పును తప్పు అనే చెప్పే ధైర్యం ప్రజలకు రావాలి. మంచికి అండగా నిలబడాలి. అప్పుడే మాకు మరింత బలం చేకూరుతుంది. ప్రజలే నా బలం...బలగం. వారి కోసం మరింత సంక్షేమాన్ని అందిస్తాం. కూటమి ప్రభుత్వం రాగానే భర్త చనిపోయిన నెలలోనే పింఛన్లు అందిస్తున్నాం. ఈ నెలలో రూ.3.14 కోట్లతో కొత్తగా 7,872 మందికి వితంతు పింఛన్లు ఇస్తున్నాం. రాష్ట్రంలో మొత్తం 8,10,182 మంది దివ్యాంగ పింఛన్లు, మెడికల్ పింఛన్లు ఇస్తున్నాం. దివ్యాంగులకు ఇస్తున్న రూ.6 వేలల్లో రూ.5,550 పెంచింది తెలుగు దేశం ప్రభుత్వాలే. 2 నెలలుగా పింఛను తీసుకోని 1,20,187 మందికి రూ.101 కోట్లు, 3 నెలలుగా పెన్షన్ తీసుకోని 11,986 మందికి రూ.15 కోట్లు అందించడం ప్రజా సంక్షేమంపై ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం." అని ముఖ్యమంత్రి అన్నారు.

## ప్రజలకు నిలదీసే స్వేచ్ఛను ఇచ్చాం

రాష్ట్ర పునర్నిర్మాణం కోసం బీజేపీ, జనసేనతో కలిసి పోటీ చేస్తే ప్రజలు చారిత్రాత్మక విజయం కట్టబెట్టారు. రాష్ట్ర విభజన తర్వాత కొన్ని ఇబ్బందులు వచ్చాయి. 2014-19లో దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి మన రాష్ట్రంలో చేశాం. 2019 నుంచి గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. ఐదేళ్లూ ప్రజల మొహాల్లో నవ్వులు లేవు. ఏం మాట్లాడలేని పరిస్థితి. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాకే ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. ఎమ్మెల్యేలు అయినా సరే...తప్పు చేశారని భావిస్తే...నిలదీయొచ్చు. ఇదే తరహాలో ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి. మంచి ప్రభుత్వానికి అండగా నిలవాలి. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు మించే సంక్షేమం అందిస్తున్నాం. 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు మెగా డీఎస్సీ నిర్వహించాం. ఎంతమంది పిల్లలున్నా.. తల్లికి వందనం ఇచ్చాం. అన్న క్యాంటీన్, అన్నదాత సుఖీభవ అమలు చేశాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. చేనేతలకు ఉచిత విద్యుత్, మత్స్యకారుల సేవలో భాగంగా వేట విరామ సమయంలో రూ.20 వేలు, నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేలకు వేతనాలు పెంపు, 40వేలకు పైగా సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. సన్న బియ్యంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, రోడ్లపై గుంతలు పూడ్చుతున్నాం. రైతులకు 90 శాతం సబ్సీడీతో డ్రిప్ ఇస్తున్నాం." అని సీఎం చంద్రబాబు తెలిపారు.

## ప్రజా సేవే నా లక్ష్యం

"సరిగ్గా 30 ఏళ్ల క్రితం ఇదే రోజున నేను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాను. ఈ కాలంలో నేను ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను. అయినా వెనకడుగు వేయలేదు. సమైక్యాంధ్రలో ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా, విపక్షనేతగా పని చేశాను. సంపద సృష్టించి, ప్రజలకు సంక్షేమం అందించాననే తృప్తి నాకు ఉంది. రాజంపేటలో నేను కట్టిన దోబీఘాట్లు చూసి ఆనందించాను. 25 ఏళ్ల క్రితం ఈ ఘాట్లు నేను కట్టినవే అని వారు చెబితే సంతోషం వేసింది. ఈ 30 ఏళ్లలో ఏనాడు నేను విశ్రమించ లేదు. నిద్ర లేచింది మొదలు మిషన్ తరహాలో పనిచేస్తాను. తెలుగు జాతి అగ్రస్థానంలో ఉందంటే అందుకు టీడీపీనే కారణం. నాడు హైదరాబాద్ అభివృద్ధిలో భాగస్వాములం అయ్యాం. నేడు అమరావతి నిర్మాణం చేసే అవకాశం ప్రజలు ఇచ్చారు. ఆవిర్భావం నుంచి పార్టీ వెన్నంటే ఉన్న బీసీల రుణం తీర్చు కోలేనిది. అనునిత్యం ప్రజా సేవలోనే ఉన్నాను. పేదల జీవితాల్లో వెలుగులు నింపి, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచాలనే ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నా." అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## రాళ్లసీమను రతనాల సీమ చేస్తున్నాం

"రాళ్ల సీమగా మారుతుందనుకున్న రాయలసీమను రతనాలసీమ చేస్తున్నాం. సీమలో సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చాం. కరెంటు లేని పరిస్థితి నుంచి ఇంటిపైనే సౌర విద్యుత్ తయారు చేసే పరిస్థితి తెచ్చాం.



పేదరికం నిర్మూలన కోసం వెలుగు తీసుకొచ్చాను. డ్వాక్రా, సాగునీటి , సహకార సంఘాలు ఏర్పాటు చేశాం. చెప్పినట్టే సీమకు కృష్ణా జలాలు తెచ్చాం. సీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్ అమలు చేస్తున్నాం. కియాతో అనంతపురం జిల్లా రూపురేఖలు మార్చేశాం. రాబోయే రోజుల్లో ఆటోమొబైల్, ఎలక్ట్రికల్, స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్స్ రంగాలకు సీమను హబ్ చేశాం. గోదావరి నుంచి నీరు వృథాగా సముద్రంలోకి పోతుంటే సీమలో నీటి కోసం ఇబ్బందులు వస్తున్నాయి. వంశధార నుంచి గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానం చేస్తాం." అని చంద్రబాబు వెల్లడించారు.

## జిల్లాల విభజన సమస్యను పరిష్కరిస్తాం

"రాజంపేటను అభివృద్ధిలో ముందుకు తీసుకెళతాం. జిల్లాల విభజనలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. వాటిని సరి చేస్తాం. రాజంపేట నియోజకవర్గం ప్రజలు ఎన్నికల్లో మాకు ఓటేయలేదు. కొన్ని కారణాల వల్ల రాజంపేట ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు రాలేదు. అయినప్పటికీ రాజకీయాలు వేరు, అభివృద్ధి వేరు. కూటమిని ఓడించారు. గెలిచిన వారిని చూసుకోవాలి... వారి సమస్యలు తీర్చాలి. అయినా రాజకీయాన్ని అభివృద్ధితో ముడిపెట్టను... అభివృద్ధి చేస్తాను. 2014లో టీడీపీ ప్రభుత్వమే ఒంటిమిట్ట శ్రీరాముడి ఆలయాన్ని అభివృద్ధి చేసింది. రాజంపేటకు మెడికల్ కాలేజీ కావాలని అడిగారు. ఆ దిశగా చర్యలు తీసుకుంటాం. ప్రజలు అందరికీ సంక్షేమం అందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పాలన చేస్తోంది. పీ4తో పేదరిక నిర్మూలన సాధ్యం చేసి చూపిస్తాం." అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## దోబీ ఘాట్ సందర్శన... షెడ్లు నిర్మించాలని ఆదేశం

బోయనపల్లిలో దోబీ ఘాట్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై రజకులను అడిగి తెలుసుకున్నారు. దోబీ ఘాట్లలో షెడ్లు నిర్మించాలని రజకులు కోరగా వెంటనే తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే దోబీ ఘాట్ కు సంబంధించి ఎలాంటి ఇబ్బందులున్నా... అధికారులకు తెలియచేయాలని సూచించారు.



# అవీనీతిని ప్రశ్నించినందుకు టిడిపి కార్యకర్తపై మూకుమ్మడి దాడి



**రాజంపేట క్రైమ్, మేజర్ న్యూస్ :** పెనగలూరు మండలం తూరుపుపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త సోమ బత్తిన సురేష్ పై అదే గ్రామానికి చెందిన పదిమంది వ్యక్తులు ముకుమ్మడిగా దాడికి పాల్పడ్డారు. బాధితుడు వివరాలు మేరకు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో అవినీతి జరుగుతుంది అని బాధితుడు ఆర్‌టిఐ యాక్ట్ పెట్టినందుకు అదే బ్యాంకు లో కాంట్రాక్టు ఉద్యోగిగా ( బిజినెస్ కరస్పాండెంట్‌గా ) కూని ఈశ్వరయ్య కుటుం బంతో కలిసి ఫిర్యాదు చేసిన తనపై దాడి చేసి గాయపరిచారనీ , దాడి చేసే సమయంలో ఎందుకు కొడుతున్నారు అని ప్రశ్నించినందుకు మేనేజర్ నాకు చెప్పాడు " నా ఉద్యోగం తీపిచ్చేదానికి ప్రయత్నిస్తావా, మేనేజర్ కు నా మీద ఫిర్యాదు చేస్తావా నిన్ను చంపుతామంటూ కూని ఈశ్వరయ్య తన కుటుంబంతో కలిసి ఇంట్లో ఉన్న నాపైదాడిచేసి దుర్భాషలాడుతూ గాయపరిచారని బాధితుడు తెలిపారు. గాయ పడిన బాధితుని కుటుంబ సభ్యులు 108 వాహనంలో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాజంపేట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న టిడిపి కార్యకర్తను రాష్ట్ర టిడిపి సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ పరామర్శించి, దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతూ, టిడిపి కార్యకర్తకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# సీఎం ప్రశంసలు అందుకున్న కురవంక పంచాయతీ సెక్రటరీ మణి కుమార్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు మదనపల్లె మండలం,కురవంక పంచాయతీ సెక్రటరీ మణి కుమార్ ఆగష్టు 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్‌చామకూరిచేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్న సంగతి విదితమే.సోమవారంముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు రాజంపేటలో పర్యటించారు.ఈ నేపథ్యంలో మణి కుమార్ ప్రతిభను గుర్తించి స్టాల్స్ ఏర్పాటులోఒకఅంశానికిపర్యవేక్షణబాధ్యతలనుజిల్లాకలెక్టర్ అప్పగించారు. స్టాల్స్ అద్భుతంగా ఉన్నాయని సీఎం చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి,పంచాయతీ సెక్రటరీ మణి కుమార్లను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా మణి కుమార్ మాట్లాడుతూ తనను ముఖ్యమంత్రి ప్రశంసించడం ఆనందంగా ఉందని,ఇదే స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తాననిఆయనస్పష్టంచేశారు.అదేవిధంగామంత్రులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి,బీసీజనార్దన్‌రెడ్డి,ఎమ్మెల్యేషాజహాన్‌బాషాలుసైతం అభిందించారన్నారు

# తప్పుడు కథనాలను రైతులు నమ్మవద్దు : జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లావ్యాప్తంగా యూరియా కొరత లేదని తప్పుడు కథనాలను రైతులు నమ్మవద్దని, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీలేరులో యూరియా కొరత ఉందంటూ వస్తున్న వార్తలు అవాస్తవమని పేర్కొన్నారు. పీలేరులోని శ్రీనివాస ఫర్టిలైజర్స్ డీలర్ షాపు ఆదివారం తెరవనందువల్ల సోమవారం నాడు ఎక్కువ డిమాండ్ ఏర్పడిందన్నారు. ఈ డీలర్ షాపులో ఒక రైతు 5 బస్తాల యూరియా అడగగా రెండు బస్తాలు తీసుకోవాలని తర్వాత మళ్లీ మిగిలిన బస్తాలు తీసుకెళ్లవచ్చని తెలిపిన సందర్భంగా చిన్న విషయాన్ని పెద్ద సమస్యగా చూపిస్తూ కొన్ని మీడియా కథనాలు వస్తున్నాయని వాటిని నమ్మవద్దు అన్నారు. ఆ డీలర్ వద్ద సోమవారం సాయంత్రం నాటికి 11 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందుబాటులో ఉందని పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఆర్.బి.కెలలో మరియు ప్రైవేటు డీలర్ షాపులలో యూరియా కొరత లేదని ఈ సందర్భంగా రైతులకు సూచించారు.

# కూటమి ప్రభుత్వంలో అర్హులందరికీ పెన్షన్

దాసరిపల్లి జయచంద్ర రెడ్డి



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గంలోని బి.కొత్తకోట పట్టణంలో మరియు ములకలచెరువు మండలంలోని మద్దినాయనిపల్లి గ్రామంలోని పక్కి రెడ్డిగారిపల్లి గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పింఛన్లను పంపిణీ చేసిన తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి అధికార సిబ్బంది స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు కలసి ఇంటింటా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు మన ప్రభుత్వంలో ప్రజాపక్షంగా పనులు జరుగుతున్నాయి ఇక మీదట కూడా ఇలానే ప్రజల పక్షంగా వారికి ఏ సమస్య కూడా తలెత్తకుండా ముందుగానే గ్రహించి సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు అధికారులు సమన్వయం చేసుకొని ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో వాటిని తీర్చి మన్ననలు పొందాలని నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి లక్ష్యంగా పని చేద్దామని మనకు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్ని విధాలగాతోడ్పాటును అందజేస్తారని ప్రజాసంక్షేమ పథకాలు సకాలంలో ప్రజలకు అందుతున్నాయి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు సీడ్ మల్లికార్జున నాయుడు, బంగారు వెంకటరమణ, దేరింగుల నారాయణ, ఎండి మస్తాన్, దాదం లోకనాథరెడ్డి, మొటుకు శివ, గంజి మోహన, చావడి కిట్టన్న, రియాజ్ అలీఖాన్, నగీనా, గట్టు చంద్ర, ఇమాం సాబ్, ఆది, శత్రుఘ్న, మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, గ్రామకమిటీఅధ్యక్షుడురమణారెడ్డి, శివరామిరెడ్డి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఆరోగ్యశ్రీ ప్రదాత డాక్టర్ వైయస్ఆర్ 16వ వర్ధంతి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల వైఎస్ఆర్సిపి శ్రేణులకు మంగళవారం ఉదయం 9 గంటలకు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు, చిట్వేల్,ఓబులవారిపల్లి, పుల్లంపేట, పెనగలూరు మండలాల నందు యావత్తు కేంద్ర, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజానీకం గర్వింపదగ్గ గొప్ప నాయకుడుగా, మనసున్న మారాజుగా పేరు గడించిన దివంగత మాజీ ముఖ్యమంత్రి, ఆరోగ్యశ్రీ ప్రదాత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వవర్ధంతినిపురస్కరించుకొని వైయస్సార్‌రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు మండల కన్వీనర్లు, సీనియర్ నాయకులు, సర్పంచులు ఎంపీటీసీలు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని ఘనంగా వైయస్సార్ కు నివాళులు అర్పించవలసిందిగా మాజీ ఎమ్మెల్యే, వైసీపీ ఇన్చార్జి కొరముట్ల శ్రీనివాసులు కోరారు.

# కడప - చెన్నై హైవేలో ఘోర రోడ్డు ప్రమాదం



**పుల్లంపేట , మేజర్‌న్యూస్ :** కడప-చెన్నై జాతీయ రహదారిపై పుల్లంపేట మండలంలోని అప్పయ్య రాజుపేట సమీపంలో సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో స్కూటర్‌పై వెళ్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడు పుత్తన వారి పల్లె గ్రామానికి చెందిన ఉమ్మడి శ్రీను (38)గా గుర్తించారు. ఆయన అప్పయ్య రాజుపేటలోని పెట్రోల్ బంకులో వర్కర్‌గా పనిచేస్తున్నారు. డ్యూటీకి వెళ్తున్న సమయంలో వేగంగా వస్తున్న లారీ స్కూటర్‌ను ఢీకొనడంతో ఆయన మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న స్థానికులు, పుల్లంపేటఎస్సైశివకుమార్‌వారిసిబ్బందిశవాన్ని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 3న ఒంటిమిట్ట మండల సర్వసభ్య సమావేశం



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండల పరిషత్ సర్వసభ్య సమావేశము మూడవ తేదీ బుధవారం నాడు ఉదయం 10.30 గంటలకు ఒంటిమిట్ట మండల పరిషత్ సమావేశపు మందిరంలో జరుగును. కావున మండలపరిషత్ గౌరవ సభ్యులు ఆహ్వానితులు సదరు సమావేశమునకు వీలు కలుగజేసుకొని తప్పక హాజరు కావలసిందిగా ఎంపీడీవో సుజాత కోరడమైనది. సంబంధిత మండల స్థాయి అధికారులు వారి శాఖకు సంబంధించిన పూర్తి సమాచారంను3ప్రతులు ఈ కార్యాలయమునకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన యం. సుధాకర్ రెడ్డి

**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు మండలం బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో కడప ప్రభుత్వం బాలుర జూనియర్ కళాశాల లో భౌతిక శ్రాస్త్రం అధ్యాపకుడిగా పనిచేసి పదోన్నతి పై పీలేరు బాలుర కళాశాల ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణగా విద్యార్థులు మెలగాలని, పెద్దలను, ఉపాధ్యాయులను గౌరవించాలని, ఆయన తెలిపారు. అదేవిధంగా పాఠశాల ఉత్తీర్ణత శాతాన్ని కూడా 100కు 100% కృషి చేస్తామని, కళాశాల అభివృద్ధికి కూడా తోడ్పడతామని ఆయన తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ప్రిన్సిపల్ వై వెంకట్ రెడ్డి పదవి విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ లెక్చరర్స్,పాల్గొన్నారు.



# బొజ్జగణపయ్య ఆశీస్సులతో చేనేత రంగం అభివృద్ధి సాధించాలి

– టిడిపి నాయకులు రామిశెట్టి కృష్ణ (కమలామర్రి) అకాంక్ష



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆదిదేవుడైన వినాయకుడు కృపాకటాక్షాలతో చేనేత రంగం అభివృద్ధి సాధించాలని టిడిపి సీనియర్ నాయకులు రామిశెట్టి కృష్ణ (కమలామర్రి) కోరుకున్నారు. సోమవారం తమ నివాసం ముందు ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జనోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది 33వ వార్డులో వినాయక చవతి ఉత్సవాలు ఘనంగాజరుపుకోవడం ఆనవాయితీ అన్నారు.అదే స్ఫూర్తితో ఈ ఏడాది అత్యంత వైభవంగా ఈ వేడుకలనుజరుపుకోవడంఆనందంగా ఉందన్నారు. వినాయక ప్రతిమ ఏర్పాటు చేసి ఏడు రోజులు పాటు పూజలు నిర్వహించి సోమవారం కన్నుల పండుగలో స్వామి ఊరేగింపు నిర్వహించి,అనంతరం నిమజ్జన కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగిందన్నారు.వినాయక స్వామి ఆశీస్సులతో చేనేత రంగం మరింత అభివృద్ధి సాధించి,చేనేత కార్మికులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని,ఆయన నేతృత్వంలో నియోజకవర్గం గణనీయమైన అభివృద్ధి సాధిస్తోందన్నారు. ఈ వేడుకల్లో యువత,మహిళలు ఉత్సాహంగా పాల్గొని భక్తిని చాటారన్నారు.వినాయక చవితి ఉత్సవాలను జయప్రదం చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానన్నారు. అనంతరం భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామిశెట్టి రెడ్డి కేశవ,రామిశెట్టి రెడ్డి శేఖర్,సురేష్ మరియు పెద్ద ఎత్తున చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన దృశ్యమాలిక



# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన దృశ్యమాలిక
























## వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మేకపాటి నందకిషోర్ రెడ్డి అన్నదాన కార్యక్రమం



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట వైయస్సార్ కడప జిల్లా ఒంటిమిట్ట మండలం రాజీవ్ కాలనీలో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా 6వ రోజు గొప్ప అన్నదాన కార్యక్రమాన్ని నందకిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ఒంటిమిట్ట ప్రజలు వందల సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



## పెన్షన్ డబ్బులతో సచివాలయ లైన్ మెన్ పరార్

### పోలీసులకు ఫిర్యాదు



**కురబలకోట, మేజర్‌న్యూస్ :** వృద్ధులు, వికలాంగులకు ప్రభుత్వం అందజేసే పింఛన్ డబ్బులతో ఉద్యోగి పరారైన సంఘటన అన్నమయ్య జిల్లాలో చోటు చేసుకొంది. కురబలకోట ఎంపీడీఓ గంగయ్య తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. అంగళ్లుకు చెందిన వెంకటేష్ కురబలకోట మండలం తెట్టు సచివాలయంలో లైన్ మెన్‌గా పనిచేస్తున్నాడు. అయితే ఎన్టీఆర్ భరోసా సామజిక పింఛన్ల పంపిణీలో భాగంగా తెట్టు దళితవాడను వెంకటేష్‌కు అప్పగించారు. మొత్తం 80మందికి పైగా లబ్ధిదారులకు 4.90లక్షల రూపాయలు సోమవారం ఉదయం పంపిణీ చేయాల్సి ఉండగా ఆ డబ్బు తీసుకొన్న వెంకటేష్ పంపిణీ చేయకుండా పరారైనట్లు అధికారులు నిర్ధారించారు. ఈ విషయాన్ని జిల్లా అధికారులకు ఇప్పటికే సమాచారం ఇచ్చామని, ఈ విషయంపై ముదివేడు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎంపీడీఓ వెల్లడించారు. లబ్ధిదారులకు పింఛను పంపిణీకి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** స్థానిక మండలంలోని ఓబనపల్లి హరిజనవాడ నందు ఆదివారం రాత్రి ఆకస్మాతుగా గుండెపోటుతో మృతి చెందినదామర్లసుబ్బారాయుడు పార్తివదేహానికి సోమవారం వారి స్వగృహానికి వెళ్లి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గం న్చార్జి , కొరముట్ల శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలిన శ్రీనాధ్, దామర్ల సిద్దయ్య వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పండుగ వాతావరణంలో 33వ వార్డులో పెన్షన్ల పంపిణీ

– ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** సెప్టెంబర్ మాసానికి సంబంధించి 33వ వార్డు పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరయ్యారు. ముందుగా స్థానిక టిడిపి నాయకులు రామిశెట్టి కృష్ణ (కమలామ్రి),మోడెం సిద్ధప్ప,రామిశెట్టి రత్నమయ్య,వేణుగోపాల్ ,సురేష్, రామిశెట్టి రెడ్డి కేశవ,నరేష్ తదితరులతో కలిసి లబ్ధిదారులకు నేరుగా పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు,తల్లికి వందనం,అన్నదాత సుఖీభవ,స్త్రీ శక్తి,ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి పథకాలు దేశ చరిత్రలో సరికొత్త అధ్యాయమన్నారు. వితంతువులు, వృద్ధులకు రూ.4 వేలు,పాక్షిక వైకల్యం కలిగిన వారికి రూ.6 వేలు,పూర్తి వైకల్యం కలిగి మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు ప్రతి నెల అందజేస్తూ వారి జీవితాలకు సీఎం చంద్రబాబు నాయుడు భరోసా కల్పిస్తున్నారన్నారు. ఇటీవల మరో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైందన్నారు. హంద్రీ-నీవా కాలువ ద్వారా కృష్ణా జలాలను కుప్పానికి తరలించి రాయలసీమ జిల్లాలను సస్య శ్యామలం చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి,ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంటే వైకాపా నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. ఐదేళ్లపాటు భూకబ్జాలు,దాడులు,దౌర్జన్యాలకువారు పరిమితమయ్యారని,దీంతో ఏపీని సర్వనాశనం చేశారని విమర్శించారు. మదనపల్లి పరిసర ప్రాంతాలలో



వైఎస్సార్సిపి నాయకులు దాదాపు 150 ఎకరాల భూమిని కబ్జా చేశారని,వారిలో అంత నిజాయితీ ఉంటే తిరిగి ప్రభుత్వానికి ఆ భూములను అప్పగించాలని సవాల్ విసిరారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు తీరు మార్చుకోవాలని లేదంటే ప్రజలే వారికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అంతకు ముందు రామిశెట్టి కృష్ణ (కమలామ్రి) ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల,సచివాలయ అడ్మిన్ హరిప్రసాద్ రెడ్డి,టిడిపి నాయకులు నవీన్ చౌదరి,ఆర్.ఆర్.వీధి బాబా, బాలమాలి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోని మహిళలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి

అనిబిసెంట్ సర్కిల్ వద్ద భాజపా ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసనలు – హాజరైన శాసనమండలి వైస్ చైర్ పర్సన్ జఖీయా ఖానం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ తల్లిపై కాంగ్రెస్ పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలపై బిజెపి శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. క్షమాపణలు చెప్పాలంటూ మదనపల్లి పట్టణంలోని అనిపిసెంట్ సర్కిల్ వద్ద పెద్దఎత్తున నిరసనకార్యక్రమాలుచేపట్టారు. ఏపీ శాసనమండలి వైస్ చైర్పర్సన్ జఖీయా ఖానం ముఖ్యఅతిథిగా హాజరు కాగా రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి యల్లంపల్లి ప్రశాంత్,మహిళా మోర్చా పార్లమెంట్ కార్యదర్శి బాలజ్యోతి,బీజేవైఎం నాయకులు బండి ఆనంద్,కిసాన్ మోర్చా జోనల్ -4 ఇన్చార్జి ఓసూరి కిరణ్ కుమార్,ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిల్లస్వామి నాయక్,అసెంబ్లీ కన్వీనర్ భగవాన్,మాజీ పట్టణ అధ్యక్షుడు బర్నేపల్లి రవికుమార్,పులి నరేంద్ర రెడ్డి,నాయకులు పూల నాగరాజు,కోసూరి భవాని,జెకె వర్మ,తరికొండ వెంకటరమణారెడ్డి,డిఆర్ జగదీష్,శ్రీకాంత్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జఖీయా ఖానం మాట్లాడుతూ స్త్రీలను గౌరవించడం భారతీయుల ఆచారమన్నారు. అలాంటి దేశంలో సాక్షాత్తు ప్రధాని నరేంద్ర మోడీ తల్లి అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాల న్నారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ విదేశాల నుండి ఇక్కడ వచ్చి స్థిరపడిన రాహుల్ గాంధీకి భారతీయసంస్కృతిగురించి తెలియదన్నారు. మహిళ లోకాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన రాహుల్ గాంధీపై చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం రాహుల్ గాంధీ బ్యానరును కాళ్లతో తొక్కి భారత్ మాతాకీ జై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం రాహుల్ గాంధీపై ఒకటో పట్టణ సీఐ మహమ్మద్ రఫీకి ఫిర్యాదు చేశారు.



## సామాజిక సేవల విభాగంలో వేంపల్లె దిల్షాద్‌కు డాక్టరేట్

– ప్రదానం చేసిన వరల్డ్ కల్చరల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజేషన్

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,కురబలకోటకు చెందిన వేంపల్లి దిల్షాద్‌కు అరుదైన గౌరవం లభించింది. పలు సేవా కార్యక్రమాలనునిర్వహిస్తు న్నందుకు దిల్షాద్ కు సామాజిక సేవల విభాగంలో ప్రతిష్టాత్మకమైన డాక్టరేట్ అందజేసిప్రాధాన్యతనిచ్చారు. సోమవారం ఢిల్లీలోని జేసీ సిద్ధార్థ్ స్టార్ హోటల్లో వరల్డ్ కల్చరల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజేషన్ తరపున వి.దిల్షాద్ ను సన్మానిస్తూ డాక్టరేట్ ప్రదానం చేశారు. ప్రముఖ సినీ హీరో దిలావర్ సింగ్ చేతుల మీదుగా ఆమె డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. దిల్షాద్ భర్త వేంపల్లిఅష్రఫ్ అఖిల భారత గోసంరక్షక్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగాకొనసాగు తున్నారు. అష్రఫ్ నిర్వ హించే సేవా కార్యక్రమాల్లో ఈమె పాత్ర కూడాఉంటుంది. ఇద్దరూ సామాజికసేవాకార్యక్రమాల్లో కురబలకోటప్రజలకుసహాయ, సహకారాలు అందిస్తున్నారు. తన సతీమణికి జరిగిన డాక్టరేట్ ప్రదానోత్సవ కార్యక్రమానికిఅష్రఫ్‌హాజరయ్యారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వరల్డ్ కల్చరల్ ఎడ్యుకేషన్



ఆర్గనైజేషన్ ప్రదానం చేస్తుంది. ఈ ఏడాది కురబలకోట మండలం నుండి డాక్టరేట్ పొందిన దిల్షాద్ ను పలువురు అభినందించి, భవిష్యత్తులో మరిన్నిఅవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

## ఓట్ చోరీతో ప్రజాస్వామ్యానికి తలవొంపులు తెచ్చిన బీజేపీ

– ఓట్ల చోరీ ఎలా జరిగిందో రాహుల్ గాంధీ బహిర్గతం చేశారు – మైనార్టీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా

**వాల్మీకిపురం,మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పీలేరు నియోజకవర్గం, వాల్మీకిపురం నందు పార్టీ నియోజకవర్గం ఇంచార్జి సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఓట్ చోరీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ (ఆర్గనైజింగ్) సింగం రామకృష్ణ రెడ్డి,జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు హిదయ్ తుల్లా హుసేని,గుర్రంకొండ మండల మైనార్టీ అధ్యక్షులు ఖజా,మస్తాన్ రెడ్డిలు హజరయ్యారు. దేశంలో జరుగుతున్న ఓట్ చోరీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశవ్యాప్తంగా



ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ పర్యటించి ప్రజలను చైతన్య పరచి ఓట్లు చోరీ జరిగిన విదానాలను నిరూపించారని స్పష్టం చేశారు. అలాగే ప్రధాన కూడలిలో ఓటు చోరీ నిరసన ద్వారా ప్రజలను చైతన్య పరిచారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.కె.బాషా మాట్లాడుతూ ఓట్ చోరీ నిరసన ద్వారా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంట్ సాక్షిగా రాహుల్ గాంధీ ఓట్ చోరీపై ఆధారాలతో నిరూపించారని ప్రకటించారు. దీనిపై ఎన్నికల కమిషన్‌చర్యలుతీసుకోవాలనిడిమాండ్ చేశారు. ఇలాంటి నిరసన దీక్షలతో ప్రజలకు ఓట్ చోరీపై మరింత అవగాహన పెరుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. అలాగే ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని కోరారు. దేశవ్యాప్తంగా ఓటర్లు జాబితాలో జరిగిన అవక తవకలపైన కాంగ్రెస్ పార్టీ పోరుబాట పోరుబాట పట్టిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## వినాయక స్వామి లడ్డును దక్కించుకున్న బాబు రెడ్డి



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండల కేంద్రంలోని శివాజీ నగర్ నందు వెలిసిన వినాయక స్వామి దగ్గర లడ్డు వేలంపాటను శుక్రవారం రాత్రి నిర్వహించగా చీనేపల్లి బాబురెడ్డి లడ్డును 81000 వేల రూపాయలకు, కలిశం చెంబును 23 వేల రూపాయలకు, రూపాయి బిళ్ళ చెరుకులను 10,000 వేల రూపాయలకు వైయస్సార్సీపి మండల యూత్ ప్రెసిడెంట్ చేనేపల్లి బాబు రెడ్డి దక్కించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వినాయక స్వామి ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మొత్తం లక్ష 14 వేల రూపాయలకు లడ్డు కలశం చెంబు చెరుకులు ను బాబు రెడ్డి పాట పాడి తగ్గించుకున్నారు. బాబు రెడ్డికి వారి కుటుంబ సభ్యులకు ఆ వరసిద్ధి వినాయకుడు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని తెలియజేశారు. అనంతరం మంగళ వాయిద్యాలతో లడ్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో వినాయక స్వామి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా దేవతా నగర్ గణేశుడి నిమజ్జనోత్సవం

– ఆసక్తికరంగా సాగిన లడ్డు,నాణెం,కండువా వేలం పాటలు



**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** దేవతా నగర్ గణేశుడి నిమజ్జనోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది.ప్రతి ఏడాది స్థానిక ప్రజలు వినాయకుడి ప్రతిమను ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీ.అదే స్ఫూర్తితో ఈ ఏడాది వినాయక చవితి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఏడు రోజులపాటు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడం జరిగిందన్నారు.అనంతరం నిర్వహించినవేలంపాటల్లోస్వామివారి లడ్డు రూ.23,000,కండువాను రూ.3,116లకు వాస్విక్‌రెడ్డి,స్వామివారినాణేమునువిజయ్‌రూ.5,500లకు దక్కించుకున్నారు. అనంతరం పురవీధుల్లో స్వామివారి ఊరేగింపు కన్నులు పండుగ నిర్వహించి మేళ,తాళాలునృత్యాల నడుమ తట్టివారిపల్లి చెరువులో నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రజలు,భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఆక్రమణలను తొలగించాలి

ఒంటిమిట్ట సర్పంచ్ కత్తి సుజాత



**ఒంటిమిట్ట,మేజర్న్యూస్:** మంగళవారం నాటికి ఒంటిమిట్ట మండల కేంద్రంలో ఉన్నఆక్రమణలను తొలగించాలని, లేదంటే తామే కూల్చి వేస్తామని సర్పంచ్ కత్తి సుజాత తెలియజేశారు.సోమవారం ఆమె మాట్లాడుతూ 1500/బి1లో ఉన్న పంచాయితీభూమి గతంలో ఎనుముల మందగా పంచా యితీ ప్రజల అవసర నిమిత్తం ఉపయోగపడుతూ ఉండేదనీ, కాలక్రమేన పంచాయితీ స్థలమైన, సర్వే నంబర్ 1500 బి1 లో ఉన్నటువంటి భూమి అక్రమార్కుల చేతిలో ఆక్రమణకు గురై గ్రామపంచాయతీ అభివృద్ధికి నోచుకోనివ్వకుండా చేస్తూ ఉన్నారనీ, ఈ స్థలమును గ్రామపంచాయతీ ఉపయోగించుకొని సరైన రీతిలో రూములు కట్టి లేదా జీవనభృతి నిమిత్తం ఎవరైతే అర్హులై ఉన్నారో వారికి మండల, జిల్లా అధికారులు చర్చలు జరిపి తగు చర్యలు తీసుకుంటారనీ,గ్రామపంచాయతీ అభివృద్ధి చెందుతుందని గ్రహించి అక్కడ ఉన్నటువంటి అక్రమ ఆక్రమణలను తొలగించుటకు గ్రామ పంచాయతీలోని నాయకులు, మండల అధికారులు, గ్రామ పెద్దలు, అక్కడ ఉన్న బంకుల వ్యాపారస్తులు, ప్రజలందరూ సహకరించవలెనని తెలిపారు.

# సీఎం సభకు భారీగా తరలివెల్లిన తెలుగు తమ్ముళ్లు

ఖాదర్ బంగ్లా, జ్యోతి, వంతెన నిర్మాణంపై సీఎం దృష్టికి తీసుకువెళ్తాంలి – టిడిపి మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం రాజంపేట విచ్చేయుచున్న సందర్భంగా రాజంపేట నియోజకవర్గంటిడిపిఇన్చార్జ్జగన్మోహన్ రాజు ఆదేశాల తో సిద్ధవటం మండలంలోని18 గ్రామపంచాయతీ నుండి సీఎం సభకు టిడిపి ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు భారీగా తరలి వెల్లారు ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి , మండల క్లస్టర్ ఇంచార్జ్ దశరథ రామానాయుడు (దశ) మాట్లాడుతూ స్వర్ణాంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనలో భాగంగా సిద్ధవటం మండలం నుండి భారీ వాహనాలతో మరియు భారీగా ద్విచక్ర వాహనాలలో సీఎం సభకు తరలి వెళ్లామని ఖాదర్ బంగ్లా, జ్యోతి, పెన్నా నది పై వంతెన నిర్మాణం కొరకు సీఎం దృష్టికి తీసుకెళ్తామని మండల ప్రజలకు చెప్పిన వాగ్దానాలు ప్రతి ఒక్కటి అమలు చేసే విధంగా కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతి నిధులుప్రతిఒక్కరూపార్టీ ఐక్యత కోసం కలిసిమెలిసి రావాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, నియోజవర్గ మైనార్టీ నాయకులు డాక్టర్ నాగూర్ వీరభద్రుడు మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లు సంజీవరెడ్డి , సర్పంచి ప్రతినిధి భాస్కర్ రెడ్డి, సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు, సర్పంచ్ ప్రతినిధి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి, మాజీ మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి, టక్కోలి శంకర్ రెడ్డి, మాజీ నిత్య పూజ స్వామి దేవస్థానం చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్ బొడిచర్ల శ్రీనివాసులు, మండల బీసీ నాయకులు పుత్త బాబు, గాలి సుబ్బయ్య యాదవ్, నియోజవర్గ యువ నాయకులు వీరనాల రామచంద్ర, మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, మల్లు వెంకట సుబ్బారెడ్డి, పాల కొండయ్య యాదవ్ , పార్ల రమణా యాదవ్, బూసి కృష్ణారెడ్డి, గజ్జల రాజాముని రెడ్డి, చిన్నపరెడ్డి రమణారెడ్డి, సుబ్బరాయుడు, కొత్తపల్లి రమణారెడ్డి, సుబ్బయ్య యాదవ్, కాకర్ల గౌతంరెడ్డి, విష్ణు కుమార్ రెడ్డి, బొగ్గిడి వారి పల్లె గ్రామపంచాయతీ టిడిపి నాయకులు మహేశ్వర్ రెడ్డి, రాజారెడ్డి, మాచుపల్లి శేఖర్ రెడ్డి, భాకరాపేట టిడిపి నాయకులు గిరియం బాల నరసింహులు , నల్లగొండ వెంకట్రామయ్య, బాలినేని సుబ్బరాజా, జాజాల రవీంద్ర గౌడ్, నట శేఖర్, కాడే రెడ్డయ్య నాయుడు, ఎం నరేష్ నాయుడు, మాధవరం యూత్ హరి ప్రసాద్ , మురళి రాయల్, బషీర్, తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రక్షణవృత్తులు,ప్రభుత్వ సేవలకు ఎన్.సి.సిని ఒక మార్గంగా తీసుకోవాలి

– మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో అవగాహన సదస్సు





**కురబలకోట,మేజర్న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మొదటి సంవత్సర విద్యార్థుల కోసం ఎన్.సి.సి యొక్క ఉపయోగాలు మరియు కెరీర్ డెవలప్మెంటుపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిత్తూరులోని 35–ఆంధ్ర బెటాలియన్ ఎన్.సి.సి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎన్.వి మోనిష్ మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ లోగనాథన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్నల్ ఎన్.వి మోనిష్ మాట్లాడుతూ విద్యార్థులలో క్రమశిక్షణ,నాయకత్వం,బృంద స్ఫూర్తి మరియు సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ఎన్.సి.సి కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు,ఎన్.సి.సిలో పాల్గొనడం వ్యక్తిత్వ వికాసాన్ని పెంచడమే కాకుండా రక్షణ మరియు కార్పొరేట్ రంగాలలో గణనీయమైన కెరీర్ ప్రయోజనాలను అందిస్తుందని ఆయన అన్నారు. ఎన్.సి.సి క్యాడెట్లు రక్షణ సేవలలో ప్రత్యేక కోటాలు,స్కాలర్‌షిప్‌లు,నాయకత్వ శిక్షణ, సాహస శిబిరాలు మరియు సామాజిక సేవా కార్యకలాపాలు వంటి అవకాశాల నుండి ప్రయోజనం పొందుతారని,ఇవి వారి వృత్తిపరమైన వృద్ధికి విలువను జోడిస్తాయన్నారు. బాధ్యతా యుతమైన పౌరులుగా మరియు దేశ భవిష్యత్తు నాయకులుగా మారడానికి ఎన్.సి.సిని ఒక మార్గంగా విద్యార్థులకు ఒకమంచిఅవకాశమన్నారు. సాంకేతికంగా సమర్థులైన మరియు సామాజికంగా బాధ్యతాయుతమైన ఇంజనీర్లను తయారు చేయాలనే దాని దార్శనికతలో భాగంగా ఎన్.సి.సి కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్స హించడానికి ఇన్స్టిట్యూట్ కట్టుబడి ఉందని మిట్స్ యాజమాన్యం ఎల్లప్పుడు ముందుఉంటుందని,విద్యార్థులుఆఅవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలన్నారు. రక్షణ వృత్తులు,ప్రభుత్వ సేవలు బహుళజాతి పరిశ్రమలకు ఎన్.సి.సిని ఒక మార్గంగా తీసుకోవాలని,ఉద్యోగ అవకాశాలను మరింత బలోపేతం చేసే స్కాలర్‌షిప్‌లు,రిజర్వ్ కోటాలు మరియు శిక్షణ అవకాశాల లభ్యతను కూడా వక్తలు ఈ కార్యక్రమంలో ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి లెఫ్టనెంట్ నవీన్ కుమార్,ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్‌బాషాతదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూచిత్తూరులోని 35–ఆంధ్ర బెటాలియనుకు మరియు తిరుపతిలోని ఎన్.సి.సి గ్రూప్ ప్రధాన కార్యాలయం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు..

## టీ.బి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం ఎంతో అవసరం

– వెలుగు సెక్రటరీ ఎం ఉదయ మోహన్ రెడ్డి వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** కోళ్ళబైలు పంచాయతీ,అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు సంస్థలో సోమవారం క్షయ వ్యాధిగ్రస్తులకు నిత్యావసర సరుకులు పంపిణి కార్యక్రమం నిర్వహించారు.వెలుగు సంస్థ ప్రతి నెల 1వ తేదీన10మంది క్షయ వ్యాధిగ్రస్తులకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేస్తున్నారు.అదేవిధంగా ఈ నెల కూడా వారిని వెలుగు సంస్థ ఆవరణం లో సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా క్షయ వ్యాధిగ్రస్తులకు నిత్యావసర సరుకులు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ టీబి వ్యాధిగ్రస్తుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు.వారికి నెలనెల మందులు,పౌష్టికాహారాన్ని అందజేస్తోం దన్నారు.పౌష్టికాహారం తీసుకోవడం వల్ల టీబీ వ్యాధిగ్రస్తుల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనా కుమారి,సోషల్ వర్కర్ గీత,వార్డెన్ స్వీటీ,వెలుగు సిబ్బంది, మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి టీబీ సిబ్బంది ప్రభాకర్,శాంతి, సుశీల,సునీత వనజకుమారి 10 మంది క్షయ వ్యాధిగ్రస్థులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలనతో ప్రజల మన్ననలు పొందుతున్న కూటమి ప్రభుత్వం

పెన్షన్లు పంపిణీ వేళ టిడిపి నాయకులు నాగూర్ వలి ప్రశంసలు

**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** సూపర్ సిక్స్ పథకాలు సూపర్ సక్సెస్ కావడంతో రాష్ట్రంలో కూటమి పాలనకు ప్రజలు జేజేలు పలుకుతున్నారని మదనపల్లె ఆర్టీసీ –1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు, టిడిపి నాయకులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) పేర్కొన్నారు. సెప్టెంబర్ నెలకి సంబంధించి 14వ వార్డులో లబ్ధిదారులకు సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన దేశచరిత్రలో సరికొత్త అధ్యాయమన్నారు. ఒకపక్క సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే మరోపక్క ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని,దీంతో పాలన పరంగా దేశంలో రెండో స్థానంలో నిలిచారని కొనియాడారు. ఇకపోతే మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అర్హులందరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని కితాబునిచ్చారు. నిరంతరం ప్రజాశ్రేయస్సు కోసం పరితపిస్తున్న ఎమ్మెల్యే జహా నాయకత్వంలో పనిచేయడం గర్వంగా ఉందన్నారు.



# జనసేనని వేడుకలకు సర్వం సిద్ధం

కళ్యాణ మండపాన్ని సందర్శించిన జనసేన నేత తాతంశెట్టి నాగేంద్ర – కళ్యాణ మండపాన్ని సందర్శించిన సీఐ వెంకటేశ్వర్లు



**చిట్వేలి, మేజర్ న్యూస్ :** జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు చిట్వేలి మండలంలో ఏర్పాటుచేసిన విషయం అందరికీ తెలిసినదే జనసేన ని వేడుకలు అన్ని ఏర్పాట్లలో జనసేనసైనికులతో కలిసి ఆ పార్టీ నేత నాగేంద్ర సోమవారం, సాయంత్రం ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్లలో ఎక్కడే కానీ ఇబ్బందులు కలగకుండా జనసేన కార్యకర్తలతో నాయకులతో సమావేశమై ఏర్పాట్ల విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ లోపాలున్న వాటిని వెంటనే పరిష్కరించే విధంగా జన సైనికులు అందుబాటులో ఉండి ఆయన అందరికీ సూచించారు.ఆయనతోపాటుజనసేన నాయకులు మాదాసు నరసింహ, పెద్దం గారి సాయి, మీడియా కోఆర్డినేటర్ అవినాష్, కొనిశెట్టి చక్రి, కంచర్ల సుధీర్ కుమార్ రెడ్డి, పవన్ రాజు, మాదినేని రాజా,పగడాల శివకుమార్, పలువురు నాయకులు తో కలిసి ఏర్పాట్లపై దిశా నిర్దేశం. చేశారు.

వేడుకలు నిర్వహిస్తున్న మండపాన్ని సందర్శించిన సీఐ : చిట్వేలి మండలంలో భారీ ఎత్తున జరుగుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల ప్రాంగణాన్ని రైల్వే కోడూరు రూలర్ సీఐ వెంకటేశ్వర్లు, సందర్శించారు. నాయకులను ఏర్పాట్ల విషయంలో అడిగి తెలుసుకున్నారు. నిర్వహిస్తున్న కార్యక్రమాల వద్ద ఏలాంటి సంఘటన తలెత్తకుండా గట్టి ఏర్పాట్లు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ట్రాఫిక్కు అంతరాయం తలెత్త కుండా ముందస్తు జాగ్రత్తలు సిబ్బందితో సీఐ మంతనాలు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల గుండె చప్పుడు వైయస్సార్

అభివృద్ధి, సంక్షేమ పథకాలకు దిక్సూచిగా నిలిచిన మహానేతకు ఘన నివాళి – వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** తెలుగు ప్రజల గుండె చప్పుడు, అభివృద్ధికి నడకలు నేర్పిన నేత, రాష్ట్ర చరిత్రను మార్చిన మహానాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మహానేత భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన చూపిన మార్గం, అమలు చేసిన సంక్షేమ పథకాలు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.వైఎస్ఆర్ ప్రవే శపెట్టిన ఆరోగ్యశ్రీ, 108, 104, ఇళ్ల పంపిణీ, ఉచితవిద్యుత్,రైతురుణమాఫీ, ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాలు లక్షలాది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని ఆయన గుర్తుచేశారు.నీటి ప్రాజెక్టుల పరంగా వైఎస్ఆర్ చేసిన కృషి అమోఘమని, మన ప్రాంతానికి సంబంధించిన వెలిగల్లు, జరికోన, శ్రీనివాసపురం ప్రాజెక్టులు ఆయన చొరవతోనే నిర్మితమయ్యాయని తెలిపారు. రాయచోటి వాసులపై వైఎస్సార్‌కు ప్రత్యేక మమకా రం ఉండేదని, పట్టణ దాహార్తిని తీర్చే విధంగా చేపట్టిన నీటి పథకాలు, రింగ్ రోడ్, పాలిటెక్నిక్ కళాశాల,పలువిద్యాసంస్థలుఅభివృద్ధికి చిరునా మాగా నిలిచాయని ఆయన గుర్తు చేశారు. రైతును రాజుగా చేసిన నాయకుడు వైఎస్ఆర్. పేదలకి దేవుడులాంటి వారని, అపర భగీరథుడిగా ప్రజల మనసుల్లో నిలిచిపోయార న్నారు.వైద్యం, విద్య, వ్యవసాయం, పేదల అభివృద్ధికి ఆయన చేసిన కృషి దేశానికే ఆదర్శంగా నిలిచిందని, వైఎస్ఆర్ పాలన నిజమైన స్వర్ణయుగం అని కొనియాడారు. అర్హులందరికీ గృహాలను అందించి పూరి గుడిసె లేకుండా చేసిన ఘనత మహానేతకే



చెందుతుందని చెప్పారు. వైఎస్ఆర్ భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన వేసిన అభివృద్ధి అడుగులు నేటికీ స్ఫూర్తిగా నిలుస్తున్నా యన్నారు. మహానేత 16వ వర్ధంతి సందర్భంగా మనమందరం ఆయన సేవలను స్మరించుకుంటూ నివాళులర్పిద్దామని శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# వనరులు ఉన్నాయి...వలసలు ఉన్నాయి

నిరుద్యోగ నివారణకు చర్యలు తీసుకోండి – ముఖ్యమంత్రిని కోరిన పంతగాని

**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజవర్గంలో వనరులు ఉన్నాయి, అలాగే వలసలు ఉన్నాయి. ఇక్కడ ఉద్యోగ అవకాశాలు లేక చాలామంది వలస బాటపడుతూ గల్ఫ్ లో దుర్భర బతుకులు బతుకుతున్నారని, రైల్వే కోడూరు నియోజకవర్గంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకుఅండగా నిలవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర సాంస్కృతిక టిడిపి అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ విన్నవించారు. సోమవారం రాజంపేటలో పేదల సేవలో కార్యక్రమం కు విచ్చేసిన ముఖ్యమంత్రి కి ఈ మేరకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గం పరిధిలోని మంగంపేటలో బారైట్స్ (ముగ్గు రాయి) బెనిఫిషియేషన్ ప్లాంట్ స్థాపనకు సూచనలు జారీ చేయవలెను ఏపీఎండీసీ ద్వారా ఏర్పాటు చేయాలని,రైల్వే కోడూరు నియోజకవర్గం పరిధిలో ఉన్న మంగంపేట గ్రామం ప్రపంచం లోనే అతిపెద్ద బారైట్స్ నిల్వలు కలిగిన ప్రాంతంగాపేరుగాంచిందనీ.ఈప్రాంతంలో జరుగుతున్న బారైట్స్ గనుల తవ్వకాలు రాష్ట్ర ఖనిజ ఆదాయంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నా యన్నారు. ప్రస్తుతం తవ్వకాలు జరిపే బారైట్స్‌లో నాణ్యత తక్కువగా ఉన్న తక్కువ గ్రేడ్ విస్తారంగా లభిస్తున్నప్పటికీ, దానిని పరిశుద్ధి చేసి పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రమాణాలకు తగిన స్థాయికి తీసుకెళ్లే బెనిఫిషియేషన్ సౌకర్యం లేకపోవడం వల్ల విలువ తక్కువగా అవుతోంది. ఇది స్థానిక ఆర్థికాభివృద్ధికి అడ్డంకిగా మారిందన్నారు.ఈ నేపథ్యంలో, మంగంపేటలో బారైట్స్ బెనిఫిషియేషన్ ప్లాంట్‌ను ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా ఏర్పాటుచేయాలని ముఖ్యమంత్రి ని వినమ్రంగా కోరుతున్నామన్నారు. ఈ ప్లాంట్‌ను ఏపీఎండీసీ ప్రత్యక్షంగా లేదా పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పి పి పి) మోడల్ ద్వారా అభివృద్ధి చేయవచ్చు అన్నారు. ఈ ప్రాజెక్ట్ వల్ల కలిగే లాభాలు:తక్కువ నాణ్యత కలిగిన బారైట్స్‌కు విలువ పెంపుదల,రాష్ట్రానికి అధిక



ఆదాయం,అనుబంధ పరిశ్రమలు ఎగుమతులకు తోడ్పాటు,స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి దోహదం.ఈ ప్రాజెక్ట్ నియోజకవర్గానికే కాకుండా రాష్ట్ర ఖనిజ ఆధారిత అభివృద్ధికిచాలాప్రాధాన్యతకలిగినదిగా పరిగణించాల్సినదిగా కోరుతూ, ఈ దిశగా వెంటనే చర్యలు చేపట్టాలని, ఏపీఎండీసీకి తగిన సూచనలు జారీ చేయాలనిమనవిచేస్తున్నామని,మీ నాయకత్వంలో ఈ ప్రజాహిత బాటలో మంచి నిర్ణయం తీసుకుంటారని పూర్తి విశ్వాసంతో ఉన్నామన్నారు.

# అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమం

రాష్ట్ర టీడీపీ కార్య నిర్వహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమం అని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకుడు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి ,టిటిడి మాజీ పాలకవర్గ సభ్యులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు.వినాయకుని వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం మధ్యాహ్నం రాయచోటీ పట్టణం కొత్తపేట రోడ్ ఠాగూర్ వీధి ప్రక్కన కార్తికేయ గణేష్ కమిటీ ఆహ్వానం మేరకు వారు ఏర్పాటు చేసిన పూజ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతు వినాయకుని విగ్రహం దగ్గర అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందని యమం అన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని సూచించారు. వినాయకుని ఉత్సవ కమిటీ సభ్యులు ప్రసాద్ బాబుకి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# రైతు సమస్యలను గాలికొదిలేసిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

- యూరియా,డిఏపి కొరతతో రైతులకు తప్పనితప్పలు
- కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణారెడ్డి ఆరోపణలు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** రైతు సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గాలికి వదిలేశాయని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం రైతుల సమస్యలను తెలుసుకునేందుకు సింగం రామకృష్ణారెడ్డి మదనపల్లి రూరల్ మండలం,కాశీరావుపేటలో పర్యటించారు.అక్కడ రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తెలుసుకున్నారు.రైతులు ఎక్కడ చూసినా వరినాట్లు వేస్తున్నారని,ఇలాంటిసమయంలోయూరియా,డిఏపీ ఎంతో అవసరమన్నారు. యూరియా,డీఏపీ కోసం రైతులు అష్టకష్టాలు పడుతున్నట్లు రైతులు కంటతడి పెట్టుకున్నట్లు తెలిపారు.ఎమ్మార్పీ కంటే ఎక్కువ డబ్బులు పెట్టి కొనాల్సి వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతుల సమస్యలను ఏమాత్రం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని విమర్శలు చేశారు.రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే ప్రతి రైతుకు మేలు జరుగుతుందని ఆయన సూచించారు.అంతేకాకుండా ప్రతి పంటకు గిట్టుబాటు ధర,యూరియా, డిఏపి,క్రిమిసంహారక మందుల సమస్యలు ఉండవన్నారు.పిసిసి అధ్యక్షురాలు వైయస్షర్మిలమ్మఆధ్వర్యంలోకాంగ్రెస్‌పార్టీబలోపేతమవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే.బాషా,నాయకులు సురేంద్ర రెడ్డి,నాయక్ పాల్గొన్నారు.



## ఘనంగా వినాయకుని నిమజ్జనాలు

ఆకట్టుకున్న డిజె సాంగ్స్ కోలాట భజనలు



**సుండుపల్లి మేజర్ న్యూస్** : సుండుపల్లి మండల కేంద్రంలోని శివాజీ నగర్ నందు శారద నగర్ నందు చెన్నంశెట్టి పల్లి నందు అలాగే మండలంలోని పలు ప్రాంతాలలో గణనాధుల నిమజ్జన కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. వినాయక చవితి పండగ సందర్భంగా గ్రామాలలో ఏర్పాటు చేసిన గణనాథులను ఐదు రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలందుకొని ఆరవ రోజు గణనాధుల విగ్రహాలను మండల శివాలయం వైశ్య బజార్ వినాయక నగర్ పించా రోడ్డు వరకు ఊరేగిస్తూ బాణసంచా కాలుస్తూ కోలాటాల భజనల మధ్య గణపతి పప్పా ఓరియా జై బోలో గణేష్ మహరాజ్‌కి జై అంటూనినాదాలుచేస్తూడిజెడాన్సలతోగ్రామాలసమీపంలోని కృష్ణారెడ్డి చెరువు లో, బహుద నది నందు గణనాథులను నిమజ్జన కార్యక్రమం చేపట్టారు.

## తెట్టు పంచాయతీ పరిధిలో పింఛన్ల పంపిణీ సజావుగా సాగుతుంది

– ఎనర్జీ సెక్రటరీ వెంకటేష్ ను సస్పెండ్ చేశాం

– కురబలకోట ఎంపీడీవో గంగయ్య వెల్లడి



**కురబలకోట,మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లి నియోజకవర్గం, కురబల కోట మండలం,తెట్టు గ్రామపంచా యతీ పరిధిలో పింఛన్ల పంపిణీ సజావుగా సాగుతుందని ఎనర్జీ సెక్రటరీగా పని చేస్తున్న వెంకటేశును సస్పెండ్ చేశామని కురబలకోట మండలం ఎంపీడీవో గంగయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కురబలకోట మండలం,తెట్టు గ్రామపంచాయతీ సచివాలయంలో ఎనర్జీ సెక్రటరీగా పనిచేస్తున్న వెంకటేష్,పింఛన్ల పంపిణీకి సంబంధించిన కొంత నగదును తీసుకొని పారిపోయాడని,అతని మీద పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.తీసుకెళ్లిన నగదులో కొంత మొత్తాన్ని రికవరీ చేశామన్నారు.మిగిలిన మొత్తాన్ని మంగళవారం రికవరీ చేయడం జరుగుతుందని పింఛన్ల పంపిణీలో ఎటువంటి సమస్య లేకుండా సజావుగా సాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## భారీ ధర పలికిన వినాయకుని లడ్డు



**పుల్లంపేట, మేజర్ న్యూస్:** పుల్లంపేట హరిజనవాడ నందు వినాయకుని లడ్డు వేలంపాట భారీ ధర పలికింది. ఎం నిఖిల్ కుమార్, ఎం మార్టిన కుమారుడైన మందపల్లి సిద్దేశ్వర సాత్విక్ స్వామివారి లడ్డును లక్ష 15 వేల రూపాయలకు వేలం పాట పాడి స్వామివారి లడ్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి లడ్డు దక్కించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, వినాయకుని ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలని, వేలం పాటలో పాడిన లడ్డును ఎంతో పవిత్రంగా అందరికీ అందజేసి ప్రతి కుటుంబం బాగుండేలా ఆ భగవంతుని దయ ఉండాలని వారు ఆకాంక్షించారు.



## సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్‌ను అరెస్ట్ చేయడం దుర్మార్గం



మంగంపేట త్రివేణి సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు ఖండన

**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు నియోజకవర్గంలోని కార్మికులు రైతులు సమస్యలపై అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ రాజీ లేని పోరాటం చేస్తున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు మండల కార్యదర్శి ఈ జాన్ ప్రసాద్ ని ఆదివారం అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గ మైనచర్యగామంగంపేటమైనింగ్‌వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం అధ్యక్ష కార్యదర్శులు పుల్లగంటి శ్రీనివాసులు, ముత్యాల శ్రీనివాసులు, తీవ్రంగా ఖండించారు. ఈ ప్రాతంలో రైతులు పండిస్తున్న పంటలకు గిట్టు బాటు లేక చాలా ఇబ్బందులు పడుతుంటే దళారుల దోపిడీకి వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సీఐటీయూ నాయకత్వం రైతులకు న్యాయం చేయాలని గత రెండు నెలల కాలంగా పోరాటం చేస్తుంటే జిల్లా కలెక్టర్ మాటకు కూడా విలువ లేదని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు పోవాలని చంద్రశేఖర్ వచ్చి పోరాడుతుంటే ,బొప్పాయి రైతులకు గిట్టుబాటు ధర ఆగష్టు ఆరవ తారీకు నుండి 10 రూపాయలు చెయ్యాలని చెప్పినా కలెక్టర్ మాట వినకుండా ఉన్న రేటునే ఉన్న పలంగా 5 రూపాయలు చెయ్యటంతో రైతులు తీవ్ర మనోవేదనకులోనై రాష్ట్ర ముఖ్యమంత్రికి వారి బాధలు చెప్పుకోవాలని అనుకుంటే వారి బాధను చెప్పుకోనివ్వకుండారాత్రికిరాత్రేఉద్యమ నాయకుల ను అరెస్ట్ చేయడం చాలా అన్యాయం ఇది చాలా దుర్మార్గం,దీనినిసీఐటీయూగామేము ఖండిస్తున్నా మని తెలిపారు, వెంటనే ప్రభుత్వం అధికారులు జోక్యంచేసుకునిరైతులనుఆదుకోవాలనిఅరెస్ట్ చేసిన మాసీఐటీయూనాయకులనురైతునాయకులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

## అక్రమ అరెస్టులుతో ఉద్యమాలను ఆపలేరు...? : కామ్రేడ్ పండుగోల మణి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** సిపిఐ నాయకుల అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపాలని అనుకోవటం ఎన్డీఏ కూటమి ప్రభుత్వ మూర?త్వం అరెస్టు చేసిన సిపిఐ నాయకులను తక్షణమే విడుదల చేయకపోతే స్థానిక పోలీస్ స్టేషన్ల వద్ద ఆందోళన కార్యక్రమాలు తప్పవు అని పండు గోల మణి హెచ్చరికలు చేశారు. సోమవారం స్థానిక పట్టణంలో కామ్రేడ్ పండు గోల మణి గృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గానికి ఎన్డీఏ కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాకతో ఆగస్టు 31వ తేదీ అర్ధరాత్రి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ జ్యోతి చిన్నయ్య తో పాటు నియోజకవర్గ నాయకులను అరెస్టు



చేసినాఉద్యమాలనుఆపాలనుకోవడం ఎన్డీఏ కూటమి ప్రభుత్వ మూర?త్వమని తక్షణమే అరెస్టయిన సిపిఐ నాయకులను విడుదల చేయకపోతే స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పండు గోల మణి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులు రాజంపేట ,రైల్వే కోడూరు నియోజకవర్గాల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వినతి పత్రాల ద్వారా ఇవ్వాలని అనుకుంటే అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆగస్టు 31వ తేదీన రాత్రికి రాత్రే సిపిఐ నాయకులను ఇండ్లకు పోలీసులను పంపించి అరెస్టు చేపించడం ఇది సరైన పద్ధతి కాదని సిపిఐ నాయకులు పట్ల ఎస్పీ కి కక్ష సాధింపులే అన్నారు . నిరంతరం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులు ప్రజా సమస్యలపై ప్రభుత్వ కార్యాల దగ్గర ఉద్యమాలు చేస్తున్న సిపిఐ నాయకులు వారేమన్నా గుండాల నక్సలైట్ల, కూనికోర్లనని ఆయన సూటిగా ఎస్పీని ప్రశ్నించారు. 31వ తేదీ అర్ధరాత్రి అరెస్టు చేసిన సిపిఐ నాయకులను తక్షణమే విడుదల చేయాలని లేని పక్షంలో స్థానిక పోలీస్ స్టేషన్ ల వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## గంగమ్మ తల్లి చెంతకు చేరిన మూడవ వార్డు వినాయకుడు

– చేనేత కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా నిమజ్జన వేడుకలు





**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని 3వ వార్డులో చేనేత కార్మికులు ఏర్పాటు చేసిన గణేశుడు గంగమ్మ తల్లి చెంతకు చేరుకున్నాడు.ఆదివారం రాత్రి ఆదిదేవుడైన వినాయకుడు నిమజ్జన వేడుకలు చేనేత విభాగం నాయకులుపురంసహదేవ,ఆదిరెడ్డి,జగన్నాథరెడ్డిల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయకుడి మండపం నిర్మించి,అందులో స్వామి వారి ప్రతిమను ఏర్పాటు చేసి నిర్విఘ్నంగా ఐదు రోజులపాటు పూజలు నిర్వహించడం జరిగిందన్నారు.ఉత్సవ కమిటీ సభ్యులు మనోజ్, సుమంత్,రోహిత్,నాని,హర్షల బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేశారని ప్రతిరోజు భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అంద జేశారని కితాబునిచ్చారు.వినాయకుడి కృపాకటాక్షాలతో చేనేత రంగం అద్భుతప్రగతి సాధించాలనియజమానులు,కార్మికులుఅభివృద్ధి పథంలో ముందు కుసాగాలనిఆకాంక్షించారు.అనంతరంమేళ,తాళాలమధ్యస్వామివారిని పురవీరుధులలో ఊరేగింపుగా తీసుకెళ్లి తట్టివారిపల్లి చెరువులో నిమజ్జనం చేశారు.

## రైతులకు మద్దతుగా ఉన్న నాయకులను అక్రమ అరెస్టులు చేయడం హేయమైన చర్య

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలో బొప్పాయి రైతుల గిట్టుబాటు ధరలు కోసం పోరాడుతున్న నాయకులని అక్రమ అరెస్టులు చేయడం ఖండిస్తున్నాం అని ఏఐటీయూసీ జిల్లాకమిటీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కమిటీ సభ్యులు ఆరోపిస్తున్నారు. సోమవారం స్థానిక పట్టణంలో ఏఐటీయూసీ అధ్యక్షులు టి రాధాకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఏం జయ రామయ్య లు మాట్లాడుతూ బొప్పాయి రైతుల గిట్టు బాటు ధరలు కోసం పోరాడుతున్న కమ్యూనిస్టు పార్టీసిఐటియుజిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ ని అలాగే జాన్ ప్రసాద్‌ని ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత అక్రమ పద్ధతులలో అక్రమంగా అరెస్టు చేయడాన్ని వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గకమిటీతీవ్రంగాఖండిస్తుంది. ఇలాంటి పిరికి పంద చర్యలకు పాల్పడవద్దని అరెస్ట్ అయిన నాయకులను అందరిని విడుదల చేయాలని బొప్పాయి రైతులను గిట్టుబాటు ధర కల్పించివారిని ఆదుకోవాలనిఅలాజరగనిపక్షంలో స్థానికనియోజక వర్గంలో రైతులందరిని కలుపుకొని ఉద్యమాలను తీవ్రతరంచేస్తామనిఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులుటి రాధకృష్ణవ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎం జయరామయ్య లు తెలిపారు.

